MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 362 | బుధవారం 17 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# పవన్, లోకేష్ పనితీరు అద్భుతం





నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు నేర్చుకోవాలి

ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి

సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం

పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు

జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేష్ పనితీరు బాగుందని సీఎం చంద్రబాబు కితాబిచ్చారు. రెండు రోజుల పాటు అమరావతి సచివాలయంలో నిర్వహించనున్న 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ్ధవెనుకబడిన వర్గాలను ముందుకు తేవటానికే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే ఇస్తున్నాం.? తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో రూ.14 వేలు ఇచ్చాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చాం. పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండి గౌరవించాలి... వేగంగా అనుమతులు ఇవ్వాలి. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్ద ఎత్తున గహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయి. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయి. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు - మిగతా3లో

## గ్రామాల్లో 4 వేల కిమీ మేర రోడ్లు వేశాం

5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కిమీ మేర రోడ్లు వేశామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. బుధవారం ప్రారంభమైన 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రాభివద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ అభినం దనలు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నాం. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనా లుగా నరేగా నుంచి చెల్లించాం. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దష్టి సారించాం. గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యల పెంపు కోసం కషి చేయా లి. మారుమూల గిరిజన గ్రామాల అభివద్ధిపైనా కలెక్టర్లు దష్టి పెట్టాలి. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను అభినందిస్తున్నానని పేర్కొన్నారు.

## రేపు గవర్నర్‌ను కలవనున్న జగన్

### కోటి మందికిపైగా సంతకాల పత్రాలను అందజేయాలని నిర్ణయం

**(అంకుశం, అమరావతి, డిసెంబర్ 17):**




మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు వైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి గవర్నర్‌తో బేటీ కానున్నారు. పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, ఎంపీలు, తదితరులతో కలిసి ఆయన గవర్నర్‌కు కోటి సంతకాల పత్రాలను అందించనున్నారు. దీనికి ముందు ఉదయం 10 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద కోటి సంతకాల పత్రాలు నిండిన వాహనాలను పార్టీ అధ్యక్షుడు వైయస్. జగన్ జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల సమన్వయ కర్తలు, రీజినల్ కో?ఆర్డినేటర్లు, జిల్లాల పార్టీ అధ్యక్షులు పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పాల్గొంటారు. దీని తర్వాత వీరితో వైయస్ జగన్ గారు పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమవుతారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత గవర్నర్ నివాసం లోక్‌భవన్‌కు బయల్దేరి వెళ్తారు.

## మహిళా క్రికెటర్ శ్రీచరణి రెడ్డి కి నగదు ప్రోత్సాహకం అందజేత

శ్రీచరణి రెడ్డి కి రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి నారా లోకేష్

విశాఖ నగరంలో ఇంటి స్థలం





**అంకుశం ప్రతినిధి అమరావతి: డిసెంబర్ 17**

మహిళల వన్డే ప్రపంచ కప్ లో అద్భుత ప్రదర్శన చేసిన రాష్ట్రానికి చెందిన మహిళా క్రికెటర్ శ్రీచరణి రెడ్డి కి కూటమి ప్రభుత్వం రూ.2.5 కోట్ల నగదు ప్రోత్సహకాన్ని అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణి రెడ్డి ని కలిసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వయంగా ఆమెకు చెక్ ను అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి రెడ్డిఅంతర్జాతీయ క్రికెట్ లో రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో - మిగతా2లో

## 20న కేఎల్ యూనివర్శిటీలో డిజిటల్ మారథాన్ ముగింపు

### మంత్రి లోకేష్‌ను ఆహ్వానించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**(అంకుశం, అమరావతి, డిసెంబర్ 17):**



రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆంధ్ర యువ సంకల్ప్ 2జు25" డిజిటల్ మారథాన్ ముగింపు కార్యక్రమం ఈ నెల 20న కేఎల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆహ్వానించారు. యువత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ వికసిత్ భారత్?2047 లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విజేతలకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, ఎంపికైన వారికి ఆంధ్ర యూత్ బ్రాండ్ అంబాసడర్?2025గా అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు

# పవన్ కళ్యాణ్ కొత్త స్ట్రాటజీ.. తమిళనాడు, కేరళలో ట్రైనింగ్

**విజయవాడ :** ఉప్పాడ మత్స్యకారుల జీవనోపాధి పెంచేందుకు ఏపీ డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించిన సంగతి తెలిసిందే. వంద రోజుల ప్రణాళికను ప్రకటించిన పవన్ కళ్యాణ్.. అందుకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా ఉప్పాడ మత్స్యకారులకు కేరళ, తమిళనాడుల్లో శిక్షణ ఇప్పించారు. తమిళనాడు వెళ్లిన బృందానికి కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, ఆధునిక మార్కెటింగ్ వ్యవస్థలపై శిక్షణ అందించారు. అలాగే కేరళలో మోడల్ ఫిషింగ్ హార్బర్, అత్యాధునిక వలల తయారీపై ట్రైనింగ్ ఇచ్చారు. ఉప్పాడ తీర ప్రాంత సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఉప్పాడ తీర ప్రాంతంలోని మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓ సరికొత్త ఆలోచన చేశారు. ఇందుకోసం 100 రోజులు ప్రణాళిక ప్రకటించారు. ఈ ప్రణాళిక ప్రకారం ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు అధ్యయనం, అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. ఇందులో భాగంగా.. ఉప్పాడ మత్స్యకారులకు తమిళనాడు. కేరళ రాష్ట్రాలలో ట్రైనింగ్ అందించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలు అనుసరిస్తున్న టెక్నాలజీ సాయంతో.. ఉప్పాడ,



కాకినాడ తీర ప్రాంత మత్స్యకారులకు వసతులు కల్పించేందుకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయనే దానిపై మత్స్యశాఖ అధికారులు అధ్యయనం జరుపుతున్నారు. అందులో భాగంగా మత్స్య సంపదతో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అధునాతన పద్దతులపై అధ్యయనం చేసేందుకు ఉప్పాడ మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు పంపించారు. డిసెంబర్ నెల 8వ తేదీన 60 మంది మత్స్యకారులు.. రెండు బృందాలుగా అక్కడకు వెళ్లారు. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం మీద రెండు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు ట్రైనింగ్ తీసుకున్నారు. అధునాతన కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, మార్కెటింగ్ వ్యవస్థల ఏర్పాటుపై శిక్షణ తీసుకున్నారు. అలాగే హార్బర్ల సందర్శన, హ్యాచరీల్లో చేపల గుడ్లు పొదిగించడం, వలల తయారీ తదితర అంశాల్లో వీరికి ట్రైనింగ్ ఇప్పించారు. తమిళనాడుకు వెళ్లిన మత్స్యకారులకు.. చెన్నైలోని మండపం వద్ద ఉన్న సి.ఎస్.ఎం.సి.ఆర్.ఐలో కృత్రిమ, సహజ పద్ధతుల్లో సాగు చేస్తున్న కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్ గురించి శిక్షణ తరగతులు నిర్వహించారు. సముద్ర వనరుల దీర్ఘకాలిక సంరక్షణకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలను తెలియజేశారు. చేపల అమ్మకం, కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థ, మత్స్య సంపద గ్రేడింగ్, వేలం నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, సప్లై చైన్ వంటి అత్యాధునిక సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఇక కేరళ వెళ్లిన బృందానికి చేపలవేటలో సాంకేతిక మేళవింపు, స్థిరమైన ఆదాయార్జన, లాభదాయక విధానాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ పర్యటనల ద్వారా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అమలు చేస్తున్న అధునాతన విధానాలు, లాభాలపై ఉప్పాడ మత్స్యకారులకు అవగాహన కలిగిందని అధికారులు చెప్తున్నారు.

# కోనసీమలో మొసళ్ల భయం

**అమలాపురం :** కోనసీమ లంక భూముల్లో మొసలి భయం తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. గోదావరి వరదల్లో కొట్టుకువచ్చిన మొసలి లంక భూముల్లోని నీటి మడుగుల్లో ఉండడంతో ఇప్పుడు లంక రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో కోనసీమ ప్రాంతంలో పంటకాలువల్లోకి కనిపించిన మొసలి సుమారు నెల రోజుల పాటు తీవ్ర భయాన్ని అయితే కలిగించింది. ఎట్టకేలకు బంధించిన అధికారులు రంపచోడవరం అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఇప్పుడు అయినవిల్లి లంక ప్రాంతంలో మొసలి తీవ్ర భయాందోళనలు సృష్టిస్తోంది..ఈ ఏడాది ఆరుసార్లుకుపైగా గోదావరికి వరదలు పోటెత్తాయి.. సాధారణంగా వరదలకు పాములు, కొండచిలువలు, జింకలు ఇతరాత్ర జంతువులు వరద ప్రవాహానికి కొట్టుకువచ్చిన సందర్భాలు చాలానే ఉంటుంటాయి. అయితే ఇప్పుడు గోదావరి వరదలకు ఎక్కడి నుంచి కొట్టుకు వచ్చిందో తెలియదు కానీ ఓ మొసలి లంక నీటి మడుగుల్లో తిష్టవేసి భయపెడుతోంది. మూడు రోజుల క్రితం మొసలి జాడ లభ్యమైన నాటి నుంచి లంక భూముల్లో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కె.గంగవరం మండలాల సరిహద్దు ప్రాంతాల్లోని లంక భూముల్లో ఉన్న నీటి మడుగుల్లో మొసలి ఉందన్న వార్త స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రాంతంలో పశువులను మేపుకునేందుకు తరచూ రైతులు వస్తుంటారు. మరోపక్క ఉద్యాన పంటలు అయిన మొక్కజొన్న, కాయగూరల పంటలు పండిస్తుంటారు. ఈ నీటి మడుగుల్లో ఉన్న నీటిలో మొసలి సంచరిస్తుందని నిర్ధారణ అవ్వడమంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. అటు పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు కూడా ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ డీఎఫ్వో ప్రసాదరావు ఆధ్వర్యంలో మొసలిని బందించేందుకు సుమారు 10 ఎకరాలకుపైబడి ఉన్న నీటి మడుగుల్లో ట్రాప్ బోన్ ఏర్పాటు చేశారు. అయితే సోమవారం కూడా బోన్‌లో మొసలి చిక్కలేదు. మరోపక్క పి.గన్నవరం సీఐ ఆర్ భీమరాజు స్థానిక ఎస్సైతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. అయితే మొసలిని చూసేందుకు సమీప ప్రాంతాల నుంచి లంకలోకి చాలా మంది తరలివస్తుం డడంతో వారిని నియంత్రించి అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. లంక భూముల్లో ఇటుక బట్టీల కోసం తవ్విన గుంతలే ఇప్పుడు నీటి మడుగులుగా మారాయి. ఇవి చాలా లోతులో నీటితో నిండి ఉండడం కనిపిస్తోంది. అయితే వారం రోజుల క్రితం అయినవిల్లి లంక ప్రాంతంలో ఓ మొసలి స్థానిక మత్స్యకారులకు కనిపించింది. తీవ్ర భయాందోళనలకు గురైన మత్స్యకారులు ఈ సమాచారాన్ని స్థానిక రైతులకు చేరవేశారు. రైతులు, కొంత మంది యువకులు కలిసి మొసలిని నిర్ధారించేందుకు గస్తీ కాశారు. నీటి మడుగు ఉన్న ప్రాంతంలో గట్టుమీద కొంత మంది యువకులకు కనిపించడంతో భయాందోళనలతో అటవీశాఖ అధికారులకు ఈసమాచారాన్ని తెలిపారు. అటవీశాఖ అధికారులు రంగ ప్రవేశం చేసి చెరువులో మొసలి ఉందన్న విషయాన్ని ధృవీకరించారు. నీటి మడుగుల్లో ఉన్నమొసలి ఒకటా లేక రెండా అన్న మీమాంస స్థానిక ప్రజలనుంచి వ్యక్తం అవుతోంది.. చాలా మంది ఈ నీటి మడుగుల్లో మరో మొసలి ఉందని స్థానిక యువకులు చెబుతున్నారు. అయితే దీనిని అటవీశాఖ అధికారులు మాత్రం ధృవీకరించలేదు..

# చంద్రబాబు మారినట్టేనా ఏమైంది.. ఆ నాటి దూకుడు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995 నాటి నుంచి 2025 వరకూ ఏ మాత్రం రాజకీయంగా మారలేదు. ఆయన రాజకీయ నిర్ణయాలను వేగంగా తీసుకోలేకపోతున్నారని సొంత పార్టీ నేతలే అంటుంటారు. వేగంగా నిర్ణయాలు తీసుకోకపోవడం ఒకరకంగా చంద్రబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అలాగే అనేక సార్లు టీడీపీ ఓటమి పాలయింది. అయినా సరే చంద్రబాబు నాయుడు వ్యవహారశైలిలో మార్పు రాలేదు. గతంలో తక్కువ నియోజకవర్గాలు ఉన్నప్పుడు అదే తీరు. ఇప్పుడు 98 శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చినప్పటికీ అదే రకంగా వ్యవహరిస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు స్వతహాగా పార్టీ పరంగా క్విక్ డెసిషన్ తీసుకోలేరు. ఇందుకు ఉదాహరణ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వర్సెస్ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మధ్య చిచ్చు చల్లారలేదు. ఎన్ని సార్లు వార్నింగ్ లు ఇచ్చినా తిరువూరు పంచాయతీకి తెరపడలేదు. తాజాగా వరుస పోస్టులతో ఎంపీ వర్గానికి ఎమ్మెల్యే కొలికపూడి నిద్రలేకుండా చేస్తున్నారు. ఇటీవల కొలికపూడి ఓ మహిళతో ఉన్న ఫోటోను టిడిపి



నేతలు విడుదల చేయడం టిడిపి సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. కౌంటర్ గా ఇద్దరు నేతల ఫోటోలను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పోస్టు చేశారరు. తిరువూరుకు చెందిన బుడ్డయ్య , చెరుకూరి రాజేశ్వరరావులు మహిళలతో ఉన్న ఫోటోలను విడుదల చేసిన కొలికపూడి రాజేశ్వరరావు ఇల్లు కూడా చూస్తారా...? అంటూ పోస్టులు పెట్టారు. దీంతో కొలికపూడి పై ఎంపీ చిన్ని వర్గం రగిలిపోతుంది. ఏఐ ఫోటోలు విడుదల చేశారంటూ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మండిపడుతుంది. మరొకవైపు నెల్లూరుతో పాటు మిగిలిన ప్రాంతాల్లో వైసీపీ నేతలను పార్టీలో చేర్చుకోవడంపై కూడా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది కాలం కూడా లేని పదవుల కోసం ఇతర పార్టీల నుంచి నేతలను తీసుకు వచ్చి అప్పటి వరకూ పనిచేసిన వారికి ఇబ్బందులు పెడతారా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది. గతంలో వైఎస్ జగన్ కూడా ఇలాగే చేసి సొంత పార్టీ క్యాడర్ నుంచి అసంతృప్తిని ఎదుర్కొన్నారు. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ కొందరు టీడీపీ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు మరో మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ సమయంలో వైసీపీ నుంచి నేతలను అరువు తెచ్చుకుని తమపై రుద్దుతారా? అని నెట్టింట తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద నాటికి.. నేటికి చంద్రబాబు రాజకీయ నిర్ణయాల్లో మాత్రం మార్పు లేదన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట.

# లగ్జరీ హోటల్‌గా రుషికొండ ప్యాలెస్

**విశాఖపట్టణం :** విశాఖపట్నం రుషికొండపై నిర్మించిన వివాదాస్పద భవనాలను లగ్జరీ హోటల్‌గా మార్చేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. టాటా గ్రూప్‌కు చెందిన ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ ఎఊఅఒ–తాజ్ (గ్రూప్) , లీలా ప్యాలెస్ హోటల్స్ సహా లెమన్ ట్రీ, మహీంద్రా, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే హోటల్‌గా ఉపయోగించడానికి సాధ్యమా కాదా అన్నదానిపై కొన్ని అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు చర్చలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం వివిధ ఆప్షన్లను ఖరారు చేసిన తర్వాత తమ సిఫాంసులను ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ముందు ఉంచనుంది. ఈ భవనాలను పర్యాటక రంగంలో ఆదాయ వనరుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం సమావేశం అయిన మంత్రుల బృందం .. మరోసారి సమావేశం తర్వాత సిఫారసులు సమర్పించే అవకాశం ఉంది. రుషికొండ భవనాలను లగ్జరీ హోటల్‌గా అభివృద్ధి చేయాలని పలు ప్రముఖ హోటల్ చైన్‌లు ప్రతిపాదనలు సమర్పించాయి. టాటా గ్రూప్ , లీలా ప్యాలెస్, లెమన్ ట్రీ, మహీంద్రా హాలిడేస్, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును చేపట్టడానికి ఆసక్తి వ్యక్తం చేశాయి. అయితే, ప్రాజెక్టు వాణిజ్య సాధ్యత, పర్యావరణ అనుమతులు, నిర్మాణ ఖర్చులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలపై కొన్ని సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ అంశాలపై ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి. కొన్ని సంస్థలు పూర్తి స్థాయి లగ్జరీ రిసార్ట్‌గా మార్చాలని, మరికొన్ని మైస్ అంటే మీటింగ్స్, ఇన్‌సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచిస్తున్నాయి వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రుషికొండపై సుమారు రూ.450 కోట్లతో ఈ భవనాలు నిర్మించారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నిర్మాణం జరిగినా, పర్యావరణ ఉల్లంఘనలు, ధన దుర్వినియోగం ఆరోపణలతో వివాదాస్పదమయ్యాయి. 2024 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ భవనాల భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవడానికి ఆగస్టు 2025లో మంత్రుల బృందం ను ఏర్పాటు చేసింది. అక్టోబర్ 2025లో ప్రజల నుంచి, సంస్థల నుంచి సూచనలు కోరగా పలు ప్రతిపాదనలు వచ్చాయి. అందులో అంతర్జాతీయ కాన్సులేట్‌లు, పర్యాటక హబ్, వెడ్డింగ్ డెస్టినేషన్ వంటి ఐడియాలు ఇచ్చారు. ప్రస్తుతం భవనాలు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధీనంలో ఉన్నాయి. వీటి కోసం భారీగా ఖర్చు పెట్టినందున దానికి తగ్గ ఆదాయం వచ్చేలా చూడాలని టూరిజంకు ఆర్థిక లాభం ఉండాలని ప్రయత్నిస్తోంది.

## మహిళా క్రికెటర్ శ్రీచరణి రెడ్డి కి నగదు ప్రోత్సాహకం అందజేత




-మొదటిపేజీ తరువాయి

పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్–1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్, వైజాగ్ వీడీసీఏ స్టేడియం ఛైర్మన్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ నర్సింహారావు, స్టేడియం కమిటీ చైర్మన్ ప్రశాంత్ కౌన్సిలర్ డీజీ విష్ణుతేజ, మాజీ క్రికెటర్ రావి కల్పన ఆస్కార్ వినోద్ కుమార్ ఎంఎస్ కుమార్ ఇతర అసోసియేషన్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## పవన్, లోకేష్ పనితీరు అద్భుతం



-మొదటిపేజీ తరువాయి

ఆయా కళాశాలల్లో అందుతాయి, సీట్లు కూడా పెరిగాయి. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్ధతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.’ అని అన్నారు. ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. ‘సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పీపీపీ పద్దతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు.

## యువగళం పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నాం

అత్యంత చాకచక్యంగా పరిష్కరించడం వెనుక అధికార యంత్రాంగానికి హోంమంత్రి గారు పూర్తి సహాయ, సహకారాలు అందించారు. సీఎం గారు, డిప్యూటీ సీఎం గారి చేతుల మీదుగా కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హోం మంత్రి గారికి, అధికార, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను” అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.

## పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదు...

”పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నా, అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే కొనసాగుతాయి. వాటి నిర్వహణ, నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. ఈ కళాశాలల్లో 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవల కింద చికిత్స అందుతుంది. సీట్లు కూడా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సైతం అనేక ప్రాజెక్టులను పీపీపీ పద్ధతిలోనే చేపడుతోంది. రోడ్లను పీపీపీ ద్వారా నిర్మిస్తే అవి ప్రైవేటు వ్యక్తులవి అయిపోతాయా? కేవలం విమర్శల కోసం మాట్లాడితే భయపడేది లేదు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది” అని ముఖ్యమంత్రి అన్నారు.

### గత ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు విమర్శించారు. “రూ.500 కోట్లతో రుషికొండలో ప్యాలెస్ నిర్మించి ప్రజాధనాన్ని వృధా చేశారు. ఆ డబ్బుతో రెండు అత్యాధునిక మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయ్యేది. ఇప్పుడు ఆ ప్యాలెస్ నిర్వహణ ప్రభుత్వానికి పెను భారంగా మారింది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితులు ఉండేవి. 13 నుంచి 14 శాతం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అనవసరపు ఖర్చులతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు” అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆ అప్పులను రీ–షెడ్యూల్ చేస్తోందని తెలిపారు.

# వీరుళ్ళమ్మ జాతర మహోత్సవానికి పందిరిరాట మంచి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

## - రాష్ట్రంలోనే ఘనంగా జరిగే జాతరలో వీరుళ్లమ్మజాతర ప్రత్యేక ఆకర్షణ





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 17:** అనపర్తిలో సంక్రాంతి రోజులలో జరుగబోయే వీరుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం నిమిత్తం నేడు MLA నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పందిరిరాట మంచి చేసి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈసందర్భంగా ...ఎమ్మెల్యే నల్లమిల్లి మీడియాతో మాట్లాడుతూ... సనాతన సంస్కృతిలో గ్రామదేవతలు గ్రామ ఐక్యతకు నిదర్శనం. గ్రామదేవతల ఉత్సవాలను నిర్వహించడం ద్వారా కులమతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి పూజించుకోవడం అందరూ ఐక్యంగా ఉత్సవాలు చేసుకుంటూ అన్నదమ్ముల భావంతో ముందుకు వెళ్లాలని ఐక్యతా భావాన్ని వినిపించాలి అనే ఒక అద్భుతమైన ఆలోచనతో మన పూర్వీకులు ఈ గ్రామ దేవతల సంస్కృతిని మనకు ఏర్పాటు చేయటం జరిగింది. పురాణ పురుషులు, దేవతలు అన్ని తీసుకుంటే వాటికి కొన్ని ఆచారాలు సాంప్రదాయాలు నిర్దేశించడం జరిగింది. మరి గ్రామ దేవతల విషయానికొచ్చినప్పుడు ఎటువంటి ఆచార సాంప్రదాయాలు లేకుండా అందరూ అమ్మవారిని దర్శించుకునే విధంగా, అందరూ ఆ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఉండటం మనకు ఏదైతే పండుగలు పర్వదినాలు ఉన్నాయో ఆ దినాల్లో ఆ గ్రామ దేవతల్ని పూజలు చేసుకుని అందరూ ఆనందంగా ఆహ్లాదంగా గడపడం కోసం కార్యక్రమాల్ని పూర్వీకులు మనకు ఏర్పాటు చేసారు. ఒకఅద్భుతమైన ఆలోచనతో అందరూ కలిసి ఉండాలి, గ్రామాల్లో అందరూ ఐక్యత సాధించాలనే ఏకైక లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా అనపర్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ వీరుళ్ళమ్మ అమ్మవారు చాలా ప్రసిద్ది చెందిన గ్రామ దేవతల్లోఇక్కడ ముఖ్యంగా ఈ గ్రామంలో వీరుళ్ళమ్మ తల్లి, బాపనమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోంది. గత ఎన్నో వందల సంవత్సరాలుగా గ్రామంలో నిర్వహించుకుంటూ సంక్రాంతి మూడు రోజులు పెద్ద ఎత్తున ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతా ఉంది. మరి ఆనాటి నుంచి ఈనాటి వరకు గ్రామస్తులు వీరుళ్ళమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ప్రభుత్వం తరపు నుంచి సహాయ సహకారాలు అందించడం కూడా జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించడం కోసం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఇక్కడ రాట మంచిని చేసుకోవడం జరిగింది. అందరికీ ఆహ్లాదం కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించబడాలని అమ్మవారిని కోరుకుంటూ మూడు రోజులు ఎటువంటి అవాంతరాలు లేకుండా అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించుకోవడంలో అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆ వీరుళ్ళమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించుకుంటూ ప్రభుత్వం దగ్గర నుంచి కూడా తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఈసందర్భంగా తెలియచేస్తున్నానని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్లకు 5జి ఫోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 17:** గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవల్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5జి మొబైల్ ఫోన్లను అందిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణంలో ధర్మగుండం చెరువువద్ద ఉన్న శ్రీ సీతారామ కమ్యూనిటీ హాల్ నందు ఐసిడిఎస్ ప్రోజెక్ట్, మండపేట వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అంగన్వాడీ వర్కర్లకు 5జి స్మార్ట్ మొబైల్స్ పంపిణీ కార్యాక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సరఫరా చేసిన 4జి ఫోన్‌లు సరిగ్గా పనిచేయడం లేదని ఇది క్షేత్రస్థాయి నివేదిక, పథకాల అమలును ప్రభావితం చేస్తుందని అన్నారు. దీని కారణంగా అంగన్వాడీ కార్యకర్తల పని సులభతరం చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్యామ్ సంగ్ 5జి ఫోన్లు ను అందించిందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు, ప్రభుత్వ స్కీమ్స్ వారికి చేరవేసేందుకు ఈ ఫోన్లు ఉపయోగపడతాయని, దీంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయన్నారు. 253 మంది అంగన్వాడీ వర్కర్లకు, సూపర్ వైజర్లకు ఈ 5జి ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగు, మండల అధ్యక్షులు కర్రి తాతరావు, కుంచె ప్రసాద్, వై.ఆర్.కె.పరమహంస, పుత్సల శ్రీనివాస్, కపిలేశ్వరపురం సర్పంచ్ శాక శ్రీను, 22వ వార్డు కౌన్సిలర్ బి.సరస్వతి, కూటమి నాయకులు, కార్యకర్తలు, కపిలేశ్వరపురం ఎంపిడిఓ, సిడిపిఓ, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లకు స్టైఫండ్ పెంపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

- ఇది పోలీసులకు పూర్తిగా స్వేఛనిచ్చే ప్రభుత్వమన్న దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 17:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలీసులను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం తప్ప ఏం చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. తాజాగా కూటమి ప్రభుత్వం కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి చేయడం అలాగే స్టైఫండ్ మూడింతలు పెంచడం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర?యం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ఒక ప్రకటన ద్వారా ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలియజేశారు. గత వైసీపీ హయాంలో అన్ని పెండింగ్ పెట్టడం, ఉన్నవి కూల్చడం తప్ప ఏమీ చేయలేదన్నారు. ఇందులో భాగంగానే గతంలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను పెండింగ్ లో పెట్టిపోయారన్నారు. ఇప్పటికే లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేశారన్నారు. తాజాగా 5,757 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి అనితలు నియామక పత్రాలు అందించారన్నారు. అంతే కాకుండా కానిస్టేబుళ్లకు ప్రస్తుతం ఉన్న రూ.4,500 స్టైఫండ్ ను రూ.12,500కు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనిపై పోలీస్ శాఖ మొత్తం సంతోషం వ్యక్తం చేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకే తమ కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గతంలో పోలీసుల చేత తప్పులు చేయించి.. చివరకు వారినే జైలు పాలు చేసిన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదన్నారు. పోలీసుల గౌరవాన్ని పెంచే తమ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు..

## దేశసేవ కోసం పనిచేయడం గొప్ప విషయం


- ఆర్మీకి ఎంపికైన వారిని అభినందించి, సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు






**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం డిసెంబర్ 17:** దేశ సేవ కోసం పనిచేయాలన్న తపన, అంకితబావం మన యువతలో ఉండటం చాలా గొప్ప విషయమని ఇలాగే మన ప్రాంతంలో మరింత మంది యువత దేశ సేవకోసం ముందుకు రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆకాంక్షించారు.. నేడు ప్రజావేదికలో నూతనంగా ఆర్మీ రిక్రూట్ మెంట్ నందు కళ్యాణదుర్గం ఒంటిమిద్దిలో ఉన్న ఎస్ ఎల్ ఎన్ డిఫెన్స్ అకాడమి నుంచే 23 మంది సెలెక్ట్ అవ్వడంతో వారు ఎమ్మెల్యే గారిని కలిశారు..ఒక్క ఈ డిఫెన్స్ అకాడమి నుంచి ఆర్మీకి నవీన్ కుమార్, పురందర్, ఆజయ్, ఫణికుమార్, జగన్, చందు, విజయ్, జనార్ధన్, చిన్న రాయుడు, రమేష్, శ్రీకాంత్, సింహాద్రి, హేమంత్, వంశీ, వెంకటేషులు, రాజశేఖర్, మల్లికార్జున, మహ్మద్ బాషా, రఘు నాయక్, విష్ణు తేజ నాయక్, బాలు, గణేష్ లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సన్మానించారు..

## సినీ నటి వాసుకీ (పాకీజా) ను ఆదుకుంటాం : ఎమ్మెల్యే సత్యానందరావు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 17:** బొబ్బర్లంక వ ృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న పాకీజా ను పరామర్శించి, ఆర్థికసాయం చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. తెలుగు సినిమాలలో వెలుగు వెలిగి నేడు దీన స్థితిలో ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామంలోని శ్రీరామ వ ృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న నటి వాసుకీ (పాకీజా) ఆదుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బొబ్బర్లంక లోని ఆశ్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు వెళ్లి ఆమెను పరామర్శించారు.ఒకప్పుడు 60కి పైగా తెలుగు సినిమాల్లో నటించి, తన కామెడీతో ప్రేక్షకులను అలరించిన ఈ మహానటి, నేడు వ ృద్ధాశ్రమంలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తంచేశరు అయితే వయస్సు, ఆరోగ్య సమస్యలు,ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రస్తుతం తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు.ఆమె పరిస్థితి తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి కుటుంబం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకు అండగా నిలిచారని ఆమె తెలిపారన్నారు.ప్రస్తుతం నటి వాసూకీ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, బొబ్బరలంకలోని శ్రీరామ వ ృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కలిసి, ఇక్కడ జీవించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వయంగా పాకీజా ఉంటున్న వృద్ధాశ్రమానికి వెళ్లి ఆమెను పరామర్శించి. ఈ సందరరేగా ఆయన కొంత ఆర్థిక సహాయం అందించి, శాలువాతో సత్కరించారు. అలాగే పాకీజాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయం ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించి... సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 17:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం RS పేట గ్రామంలో తోటపేట రెండో వీధిలో జరిగిన అగ్ని ప్రమాదంలో బొడ్డు మరియా ఇల్లు కాలి వారు నిరాశ్రయులయ్యారు. వారిని అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పరామర్శించి, స్థానిక వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమకూర్చిన బియ్యం, ఆర్థిక మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. దీనిలో భాగంగా ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, 2 దుప్పట్లు, పండ్లు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గువ్వల సత్తిరెడ్డి, చిడం ప్రకాష్, దూళ్ళ జీవన్ కుమార్, తొండాపు ఫణీంద్ర రెడ్డి, తొండాపు చందు, సతీష్ రెడ్డి, పాబోలు వెంకన్న, బొడ్డు హర్ష, పల్లి మణికుమార్, కైలాస, తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రజనీకాంత్ తండ్రికి అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు



**అంకుశం ప్రతినిధి గుంటూరు, డిసెంబర్ 17:** హైదరాబాదులో కనుమూసిన టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ వెల్లలచెరువు రజనీకాంత్ తండ్రి సాంబశివరావు (80) భౌతికకాయానికి బుధవారం గుంటూరులో పలు రంగాల ప్రముఖులు, జర్నలిస్టులు, బంధుమిత్రుల అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. సాంబశివరావు సుదీర్ఘకాలం పి అండ్ టి, బిఎస్ఎన్ఎల్ లలో పలు కార్మిక, ఉద్యోగ సంఘాల ఉద్యమాల్లో ప్రధాన భూమిక పోషించారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, గల్లా మాధవి, నెడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కుటుంబ సన్నిహితుడు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, సిపిఎం నేతలు వై.వెంకటేశ్వరరావు, ఈదా మాధవరెడ్డి, నేతాజీ, నళినీకాంత్, రమాదేవి, ప్రమీల, జనసేన నేత బోనబోయిన శ్రీనివాసరావు, సిపిఐ నేతలు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జంగాల అజయ్ కుమార్, సహచర జర్నలిస్టులు ఎంబిజి తిలక్, శ్రీనివాస్, రవీంద్ర, గిరి తదితరులు సాంబశివరావు భౌతికకాయాన్ని సందర్శించి, ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## అంగన్వాడీ,టీచర్స్ కి "5g మొబైల్స్" అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 17:** బిక్కవోలు ఎంపీడీఓ వారి కార్యాలయంలో బిక్కవోలు మండలానికి సంబంధించి అంగన్వాడీ కేంద్రాలలో అటెండెన్స్ నమోదు,ఫీల్డ్ సర్వే,స్టాక్స్ ఆన్లైన్ చేయడం కోసం అంగన్వాడీ సూపర్వైజర్స్ &టీచర్స్ కి "5g మొబైల్స్" పంపిణి అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం,బిక్కవోలు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, రంగంపేట ప్రాజెక్ట్ సీడీపీఓ, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సేవలు అమూల్యమైనవి - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.




**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 17:** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ధర్మవరం శాఖ అధ్యక్షులు చలపతి ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్జీఓ హెూమ్స్‌లో సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థ బలోపేతానికి విశ్రాంత ఉద్యోగులు చేసిన సేవలు అమూల్యమైనవని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజానికి దిశానిర్దేశం చేసే అనుభవం, విజ్ఞానం విశ్రాంత ఉద్యోగులకే సొంతమని పేర్కొన్నారు. యువతకు వారు ఆదర్శప్రాయులని, వారి సూచనలు, సలహాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందరరేగా సుదీరె కాలం ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేసి ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉద్యోగులను స్మరించుకుంటూ, వారి సేవలను కొనియాడుతూ సన్మానాలు నిర్వహించారు. అలాగే విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. భవిష్యత్తులో కూడా విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు, సీనియర్ ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదోని, రాజంపేట లను జిల్లాలుగా ప్రకటించాలి.

## - ముఖ్యమంత్రి ,డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 17:** రాయలసీమ ప్రాంతంలో ప్రధాన పట్టణ కేంద్రాలు అయినా ఆదోని, రాజంపేట లను ఆ ప్రాంత ప్రజల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఆ రెండింటిని కొత్త జిల్లాలు గా ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గారు చొరవ చూపాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు ఆ ప్రాంత ప్రజలు చేస్తున్న న్యాయ బద్ధమైన డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని జిల్లా లుగా ప్రకటించాలని, లేకపోతే అక్కడ ప్రజలు చేస్తున్న ఉద్యమాలకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఉద్యమంలో ప్రత్యేక్షంగా పాల్గొనడము జరుగుతుంది. అని పోతుల నాగరాజు అన్నారు. ఎందుకంటె ఇప్పటికే ఏర్పాటు




అయినా జిల్లా కేంద్రాలతో పోల్చుకుంటే ఆ ప్రాంత చుట్టూ ఉన్న నియోజకవర్గం కేంద్రాలు, మండలాలు, గ్రామాల ప్రజలు వారి జిల్లా కేంద్రానికి వెళ్ళాలి అంటే ఇవి బౌగొలికంగా చాలా ఉపయోగం ఉంటుంది. ఆలా కాకుండా ఇప్పుడు ఉన్న జిల్లా కేంద్రం ఈ ప్రజలకు అందుబాటులోకి రావు, అందుకే ఆ ప్రాంత ప్రజల మనోభావాలను ముఖ్యమంత్రి గారు గుర్తుంచి ఆదోనిని జిల్లా కేంద్రం గాను, రాజంపేట ను జిల్లా కేంద్రం గాను ప్రకటించాలని పత్రిక ప్రకటన ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరడమైనది. ఆ ప్రాంత ప్రజల న్యాయ బద్ధమైన డిమాండ్ ను ముఖ్యమంత్రి తప్పక నెరవేరుస్తారని మా నమ్మకం, మా నమ్మకంను ఓమ్ము చేయకుండా వెంటనే ఈ రెండింటిని జిల్లా లుగా ప్రకటన చేయాలనీ పోతుల నాగరాజు విజ్ఞప్తి. చేశారు

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

- హెల్మెట్ ధారణపై తాడిపత్రిలో బైకు అవగాహన ర్యాలీ
- ఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పిలుపు

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం డిసెంబర్ 17:** ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని హెల్మెట్ ధరించడం ద్వారా మీ ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలనితాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ గారి ఆదేశాల మేరకు ఈరోజు తాడిపత్రి పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మండల కేంద్రాలలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ధారణపై బైకు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు. ర్యాలీల సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ... ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తల గాయాల






వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోందన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్ యాక్సిడెంట్స్ ఘటనల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే చనిపోయారన్నారు. అందుకే... హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు తాడిపత్రి పట్టణంలో నిర్వహించిన బైకు అవగాహన ర్యాలీ తాడిపత్రి రూరల్ యూపీఎస్ నుంచి ప్రారంభమై అశోక్ పిల్లర్ వరకు కొనసాగి, తిరిగి తాడిపత్రి రూరల్ యూపీఎస్ వద్ద ముగిసింది.

ఈ అవగాహన ర్యాలీలలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి గారితో పాటు సీఐ లు శివ గంగాధర్ రెడ్డి, ఆరోహన్ రావు, ఎస్ఐలు ధరణి, ఎంవీఐ రాజగోపాల్, ద్విచక్ర వాహన షోరూములైన రాయల్ ఎన్‌ఫీల్డ్, టీవీఎస్, హోండా, హీరో, సుజుకి షోరూముల మేనేజర్లు మరియు వారి సిబ్బంది, అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజయవాడ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కి రూ.2 కోట్ల 80 లక్షలు సీఎస్ఆర్ నిధులు ఇవ్వండి

- మంత్రి హర్దీప్ సింగ్ పురితో ఎంపీ కేశినేని శివనాథ్ భేటీ
- ఆ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సీఎస్ఆర్ నిధులు ఇప్పించాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్

**అంకుశం ప్రతినిధి విజయవాడ డిసెంబర్ 17:** ఎంపీ కేశినేని శివనాథ్ కృషి తో విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రూపురేఖలు మారనున్నాయి. విజయవాడ జీజీహెచ్ కు త్వరలో కార్డియాలజీ, ఆఫ్తాల్మాలజీ, రేడియాలజీ వంటి విభాగాలకు ఆధునిక వైద్య పరికారాలు రానున్నాయి. ఇందుకోసం ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం ఢిల్లీలోని కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రి హర్దీప్ సింగ్ పురి నివాసంలో ఆయన్ను కలిశారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు గా అవసరమైన కీలక బయోమెడికల్ పరికరాల కోసం అవసరమైన రూ.2 కోట్ల 80 లక్షలు వారి శాఖ పరిధిలో వున్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ONGC), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (IOCL), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (HPCL), గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (GAIL), ఆయిల్ ఇండియా లిమిటెడ్ (OIL) వంటి ప్రభుత్వ రంగ సంస్థల





నుంచి సీఎస్ఆర్ నిధుల కింద ఇప్పించాలని కోరటం జరిగింది. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సేవలందిస్తున్న విజయవాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో రోగుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక వైద్య మౌలిక సదుపాయాలు అవసరమయ్యాయని వివరించారు. కార్డియాలజీ విభాగానికి సంబంధించి ట్రెడ్‌మిల్ టెస్ట్ మెషిన్, 2D ఎకో, బెడ్‌సైడ్ టి.పి.ఐ ప్రక్రియ కోసం పేస్‌మేకర్ పల్స్ జనరేటర్, ఐ.ఎ.బి.పి తో కూడిన మల్టీపారా మానిటర్లు, ఆఫ్తాల్మాలజీ విభాగానికి అవసరమైన విజువల్ ఫీల్డ్ ఎనలైజర్ , ఆప్టికల్ కోహెరెన్స్ టోపోగ్రఫీ , న్యూమోటోనోమీటర్ , ఫాకోఎమల్సిఫికేషన్ మెషిన్, రేడియాలజీ విభాగానికి సంబంధించి 1000 MA డిజిటల్ రేడియోగ్రఫీ ఎక్స్-రే యూనిట్ వంటి ఆధునిక వైద్య పరికరాల కోసం సుమారు రూ.2.80 కోట్ల అంచనా వ్యయంతో తయారు చేసిన ప్రతిపాదనను కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ కి ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు. పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ వైద్య పరికరాలు అందుబాటులోకి వస్తే, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యత మరింత మెరుగుపడి, ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ప్రజలకు మెరుగైన చికిత్స అందుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి పై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి సానుకూలంగా స్పందించారు.

# శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహణ

- పాల్గొన్న పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జాయింట్ కలెక్టర్ మౌర్య


**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి డిసెంబర్ 17:** కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో... ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి. వీరితో పాటు పాల్గొన్న వివిధ కార్పొరేషన్ చైర్మన్లు శ్రీదేవి, శ్రీనివాస్, మణిప్రియ, వెంకటరమణ, ప్రముఖ నాయకులు ఆదినారాయణ, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు.లి

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సెమీ క్రిస్మస్ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరుగుతోంది. ఈ ఉత్సాహభరిత పండుగ వాతావరణం లోని వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. యేసు ప్రభు జీవిత చరిత్ర, ప్రబోధనలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. అలాగే




యేసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, క్షమ దయాగుణం లాంటి మంచి విషయాలను అందరూ నిత్యజీవితంలో అలవరుచుకోవాలి. ఈ క్రిస్మస్ పండుగ మీ అందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలి.

కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషించదగిన విషయం. అన్ని మతాలు అన్ని వర్గాలను ప్రభుత్వం సమద ృష్టితో అందరి సంక్షేమానికి క ృషి చేస్తుంది. ప్రపంచానికి శాంతి ప్రేమ కరుణా, దయా, క్షమాగుణం, బోధించిన మహనీయుడు యేసుక్రీస్తు. ఆ మహనీయుని ఆశయాలు ఆదర్శాలు అందరికీ మార్గదర్శకం కావాలి. తన చిన్నప్పుడు క్రిస్మస్ వేడుకలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనే దానినని,



తనకు జేరుసెలం వెళ్లే అద ృష్టం వచ్చిందని ప్రభువు యేసుక్రీస్తు పుట్టిన స్థలాన్ని తాకిరావడం నిజంగా తన అద ృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. యేసు ప్రభువు చెప్పిన సూత్రాలు, మార్గం, కుటుంబ విలువలు, సమాజ విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి. ఆ మహనీయుడు చూపిన మార్గాన్ని, విలువలను పాటిస్తూ సాటి మానవులకు చేతనైన సహాయం చేయడం ఆ యేసు ప్రభువుకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.

ఈ వేడుకలలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 17:** 17.12.25 వ తేదీన ధర్మవరం నందు గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం గారు ఆకస్మిక తనిఖీ చేశారు. 21.12.25 వ తేదీన జరుగు పల్స్ పోలియో కార్యక్రమంలో0 -5 వయస్సు గల చిన్నారులందరికీ పోలియో చుక్కలు



అందించాలని తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అలాగే వైద్యాధికారులందరికీ స్క్రబ్ టైపస్ పై ప్రజలకు అందరికీ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ గారితో స్క్రబ్ టైపస్ వ్యాధి గురించి చర్చించారు. కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో గల బీసీ హాస్టల్ ను డిఎంహెచ్ఓ గారు తనిఖీ చేశారు హాస్టల్లో గల సౌకర్యాలను శానిటేషన్ మెరుగుపరచాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డాక్టర్ చెన్నారెడ్డి సార్, అర్బన్ వైద్యాధికారులు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ , అర్బన్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.1.20 కోట్లు విలువైన బ్లేడ్లు విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల డిసెంబర్ 17:** హైదరాబాద్ కు చెందిన వర్టీస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ శ్రీధర్ బోడుపల్లి బుధవారం టీటీడీకి ఏడాదికి సరిపడా రూ.1.20 కోట్లు విలువైన సిల్వర్ మాక్స్ హాఫ్ బ్లేడ్లలను విరాళంగా అందించారు.



ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు బ్లేడ్లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భక్తులు తలనీలాలు సమర్పించేందుకు బ్లేడ్ల కోసం టీటీడీ ఏడాదికి రూ.1.16 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. రోజుకు 40 వేల హాఫ్ బ్లేడ్లను కల్యాణకట్టల్లో వినియోగిస్తున్నామన్నారు. ఒక ఏడాదికి టీటీడీకి సరిపడా బ్లేడ్లను విరాళం ఇచ్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని దాతను చైర్మన్ అభినందించారు. ఈ సందర్భంగా దాత శ్రీ శ్రీధర్ బోడుపల్లి మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా హాఫ్ బ్లేడ్లను అందుబాటులోకి తీసుకువచ్చిన సంస్థ తమదేనని అన్నారు. ఈ హాఫ్ బ్లేడ్ల వల్ల కల్యాణకట్టలో భక్తులకు తలనీలాలు తీసేందుకు క్షురకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తమ సంస్థ తయారు చేసిన బ్లేడ్లకు యూరప్, అమెరికాతో సహా 52 దేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. 7'ఓ క్లాక్ సంస్థ బ్లేడ్లను కూడా తామే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణకట్ట ఏఈఓ రమాకాంత్ పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం

- 2047 విజన్ ప్రణాళికలు పటిష్టంగా అమలు
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

**అంకుశం ప్రతినిధి అమరావతి డిసెంబర్ 17:** శ్రీ సత్యసాయి జిల్లా అన్ని రంగాల్లో సమగ్ర అభివ ృద్ధి సాధించే విధంగా.. 2047 విజన్ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేసే విధంగా క ృషి చేస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వివరించారు.



బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న 5వ కలెక్టర్ల కానారేన్స్ లో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాలు, ఆశయాల మేరకు సుపరిపాలన, సుస్థిరాభివ ృద్ధి, జీఎస్డీపీ లక్ష్యాలు, కీ పారామేన్స్ ఇండికేటర్లు, ప్రభుత్వ సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలలో లక్ష్యం మేరకు వందశాతం ప్రగతి సాధనకు క ృషి చేయడం జరుగుతుందని వివరించారు. పర్యాటకాభివ ృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు గత నవంబర్ మాసంలో 16 నుంచి 23 వరకు రాష్ట్ర పండుగగా ప్రకటించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను.. రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రుల బ ృందం మరియు ఉన్నతాధికారుల స్వీయ పర్యవేక్షణలో.. ముఖ్యమంత్రి గారిని సూార్తిగా తీసుకొని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శత జయంతి ఉత్సవాలలో దాదాపు 8.50 లక్షల మంది పాల్గొన్నారని, శ్రీ సత్య సాయి జిల్లా కీర్తిని ప్రపంచానికి చాటడంలో ముఖ్యమంత్రి గారు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జన సమర్థం పోర్టల్ ప్రారంభించిందని, అందులో ఒకసారి రైతు ఈకేవైసీ పూర్తి చేసుకుంటే... వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, సూర్యఘర్ తదితర ప్రభుత్వ పథకాలపై ఏ రుణం మంజూరు చేయాలన్న ఒకటే ఫ్లాట్ ఫారం నుంచి మంజూరు చేయడానికి వీలవుతుందని.. దరఖాస్తును ట్రాక్ చేయడానికి కూడా అవకాశం ఉంటుందని.. డిజిటల్ అప్రూవ్ ఉంటుందని వివరించారు. దీనిని మన రాష్ట్రంలోని జిల్లాలలో కూడా అమలు పరిచే విధంగా పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి గారికి కలెక్టర్ విన్నవించారు. అలాగే ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ పథకాలలో ప్రజాసానుకుల అవగాహన పెంచేందుకు కూడా జిల్లా యంత్రాంగం క ృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర అభివ ృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికలు, కార్యాచరణ కార్యక్రమాలపై కూడా కలెక్టర్ ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు.

## తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా పీసీసీ అధ్యక్షులు శ్రీమతి వై. ఎస్. షర్మిల జన్మదిన వేడుకలు..

**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 17:** ఆంధ్రప్రదేశ్ పీసీసీఅధ్యక్షురాలు.. అఖండ భారతదేశానికి రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి ని చేయడానికి అహర్నిశలు




కష్టపడుతున్న ys షర్మిళ అక్కగారికి హ ృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ లో నిస్తేజంలో వున్న కాంగ్రెస్ పార్టీకి జీవం పోస్తూ పార్టీ ప్రక్షాళన చేస్తూ, వారికి అండగా వుంటూ నాయకులకు కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇస్తూ.. ప్రజాసమస్యల పట్ల నిబద్దతగా,బాధ్యతగా వుంటూ, తండ్రి ఆశయాలకు వారసురాలిగా కాంగ్రెస్ పార్టీకి పునర్జీవం పోయడానికి మహానేత డాక్టర్ ys రాజశేఖరరెడ్డి గారి అడుగుజాడల్లో మీరు చేస్తున్న పోరాటానికి, మొక్కవోణీ ధైర్యానికి, సంకల్పనికి మీ కార్యధిక్షకు మేము ఎల్లపుడు మీ తమ్ముళ్లు గా మీకు అండగా మీతో మా ప్రయాణం కొనసాగుతుందని ధర్మవరం కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తున్నాను అక్క...ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్, యుగంధర్, పెద్దన్న, గంగాధర్, రాము తదితరులు పాల్గొన్నారు